తండ్రి నిర్మించారు.. తనయుడు అభివృద్ధి చేశారు



భీమడోలులో రూ.2.30 కోట్లతో నిర్మించిన సీహెచ్‌సీ ఓపీ బ్లాక్



భీమడోలులో అధునాతన ల్యాబ్

- నియోజవర్గం ప్రజలకు అందుబాటులో కార్పొరేట్ వైద్యం
- ఆధునిక వసతులు.. అధునాతన పరికరాలు
- జనం గుండెల్లో నిలిచిన జగనన్న ప్రభుత్వం

భీమడోలు: ఏళ్ల నాటి నుంచి వసతులకు నోచుకోని ఆస్పత్రులను కార్పొరేట్ స్థాయి రూపు రేఖలతో సుందరంగా మారాయి. అందని ద్రాక్షలా ఉన్న వైద్యం నేడు అందుబాటులోకి వైద్య సేవలు అన్న చందంగా మార్చేశారు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. జగనన్న ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుంచి వైద్య, విద్య రంగాలకు ఇతోధికంగా నిధులు వెచ్చించి కార్పొరేట్ వైద్యం పేదల చెంతకు చేర్చింది. గతంలో చిన్నపాటి పరీక్షల కోసం దూర ప్రాంతాలకు పరుగులు తీసే పరిస్థితి నుంచి నిశ్చింతగా వైద్యం సేవలందుకునే స్థాయికి చేరింది. ఉంగుటూరు నియోజకవర్గం భీమడోలులోని సామాజిక ఆరోగ్య కేంద్రం 30 పడకల ఆస్పత్రికి మౌలిక వసతులతో పాటు అధునిక యంత్రాలు అందుబాటులోకి రావడంతో రోగులకు ఇబ్బందుల్లేకుండా వైద్య సేవలు అందజేస్తున్నారు. భీమడోలులో సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఓపీ బ్లాక్‌ను, మార్చురీ గదిని నాబార్డ్ నిధులు రూ 2.30కోట్లతో 10వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో అధునాతన వసతులతో సర్వాంగ సుందరంగా ఉన్న భవనాలను నిర్మించారు. జాతీయ, రాష్ట్రీయ రహదారులపై రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్న నేపథ్యంలో క్షతగాత్రులకు చికిత్సలు చేయడం, డెల్టా, మెట్ట మండలాలకు కూడలి జంక్షన్‌గా ఉండడంతో ఈ ఆసుపత్రికి ప్రాధాన్యత ఏర్పడింది. భీమడోలు సీహెచ్‌సీ పరిధిలోని భీమడోలు, ద్వారకాతిరుమల, దెందులూరు, నల్లజర్ల, ఉంగుటూరు మండలాలకు చెందిన రోగులకు వచ్చే వారికి మెరుగైన వైద్య సేవలు అందనున్నాయి.

నిధులు మంజూరుపై హర్షం

గత టీడీపీ హాయంలో ఇక్కడ కేవలం ఆస్పత్రిని నిర్మించి గాలికొదిసారు. జాతీయ, రాష్ట్రీయ రహదారులు విస్తరించిన భీమడోలులోని ఆస్పత్రిని అభివృద్ధి చేయాలని సంకల్పించారు. దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హాయంలో భీమడోలు సామాజిక ఆరోగ్య కేంద్రం ఆస్పత్రిని నిర్మించారు. ఆస్పత్రిలోని ఇరుకైన ఓపీ బ్లాక్ వల్ల రోగులు ఇబ్బందులు పడుతున్నారు. రోగులకు సరైన వసతులు లేవు. ఈ నేపథ్యంలో ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు సమస్యను గుర్తించి ఓపీ బ్లాక్ భవన నిర్మాణానికి నిధులు మంజూరు కోసం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కోరారు. దీనితో రూ.2.30కోట్లను మంజూరు చేశారు. ఆస్పత్రిలో బ్లాక్‌ను అధునిక వసతులు, వైద్యులకు ప్రత్యేక రూములు, ఎక్స్‌రే ల్యాబ్‌లు, వివిధ రకాల పరీక్షలకు సంబంధించిన విభాగాలను నిర్మించారు. నియోజవకర్గంలోని 2 లక్షల మందికి వైద్య సేవలందించే ఈ ఆస్పత్రిలో సకల సౌకర్యాలు కల్పించారు.

ఆటోమెటిక్ ఎనలైజర్‌తో ఇక పరీక్షలు సులభతరం ఆసుపత్రికి వచ్చే రోగుల్లో ఎక్కువ శాతం మందికి పరీక్షలు చేసి వైద్యులు వైద్య సేవలందిస్తుంటారు. అయితే ప్రధాన పరీక్షలు చేసేందుకు పరికరాలు అందుబాటులో లేకపోవడంతో వారంతా ప్రైవేటు కేంద్రాలకు వెళ్లి పరీక్షలు చే సుకుని తెచ్చే నివేదిక ఆధారంగా మందులను అందిస్తుంటారు. దీనితో రోగులకు సమయంతో పాటు వారిపై ఆర్థికభారం పడుతుంది. వైద్యం కోసం వచ్చే వారిని ఆరోగ్యం క్షీణిస్తుంది. వీటిన్నింటికి శాశ్వతంగా స్వస్తి పలికేందుకు ప్రభుత్వం రూ.18లక్షల విలువగల పుల్లీ ఆటోమెటిక్ ఎనలైజర్ మిషన్‌ను అందుబాటులో ఉంచింది. దీనితో ఒక గంటకు 640 టెస్ట్ నివేధికలను అందిస్తుంది. దీనిని ఓ ల్యాబ్‌లో ప్రత్యేకంగా భద్రపర్చారు. దీనితో ఒక్కొక్క రోగికి చెందిన 54 పరీక్షలు ఒకేసారి పొందవచ్చునని వైద్యులు పేర్కొంటున్నారు. దీనితో పాటు ఆస్పత్రిలో డిజిటల్ ఎక్స్‌రేను అందుబాటులోకి వచ్చింది.

ఆస్పత్రిలో అందుబాటులో ఉండే వైద్యులు

ఆసుపత్రి సూపరిండెంటింట్ గైనిక్ వైద్యురాలు, జనరల్ సర్జన్, ఆర్థోపెడిక్, దంతం, దీర్ఘకాలిక వ్యాధులకు సంబంధించిన వైద్యులు, పిల్లల వైద్య నిపుణులు, మత్తు వైద్యులు, ఐసీటీసీ నిపుణులు అందుబాటులో ఉన్నారు. ఆసుపత్రిలో జనరల్ ఫిజిషియన్ పోస్టు భర్తీ కావాల్సి ఉంది. అన్ని విభాగాల్లో వైద్యులు అందుబాటులో ఉంచి రోగులకు సత్వర వైద్య సాయం అందేలా ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంది.

ఆస్పత్రిలో సేవలు బాగున్నాయి



నాది ద్వారకాతిరుమల మండలం సూర్యచంద్రరావు పేట. ఇక్కడ వైద్య సేవలు బాగా అందుతున్నాయి. ఈ ఆస్పత్రిలో ప్రతి నెల వచ్చి బీపీ, సుగర్ పరీక్షలు చేయించుకుంటాను. నాకు ఆరోగ్య చికిత్సల నమోదు పుస్తకాన్ని అందించారు. నన్ను పరీక్షించి అవసరమైన మందులను ఉచితంగా అందిస్తున్నారు. ఈ ఆస్పత్రిని చక్కగా అభివృద్ధి చేశారు. వైద్య సేవలు అందిస్తున్నారు.

– సీహెచ్ సత్యవతి, సూర్యచంద్రరావుపేట, ద్వారకాతిరుమల మండలం

నాణ్యమైన వైద్య సేవలందిస్తున్నాం



నూతనంగా కోట్లాది రూపాయల నిధులతో ఓపీ బ్లాక్ నిర్మాణంతో పాటు ఆధునిక పరికరాలు అందుబాటులోకి రావడంతో రోగులకు ఆరోగ్య భద్రతకు ఢోకా లేదు. ప్రతి రోజు 200 మందికి పైగా రోగులు వచ్చి వైద్య సేవలు పొందుతారు. పేదల ఆరోగ్య భద్రతే లక్ష్యంగా పని చేస్తున్నాం.

– డాక్టర్ ఎస్.సునీత, ఆసుపత్రి సూపరిండెంటింట్, భీమడోలు

జగనన్నకు రుణపడి ఉంటాం



నియోజకవర్గాన్ని వైద్య ఆరోగ్య రంగానికి ఇతోధికంగా నిధులు మంజూరు చేస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు. భీమడోలు సీహెచ్‌సీకి సకల సౌకర్యాలు కల్పించారు. జాతీయ, రాష్ట్రీయ రహదారులకు కూడలిగా ఉన్న ఆస్పత్రిని కార్పొరేట్ స్థాయి ఆస్పత్రిగా తీర్చిదిద్దారు. పేదల ఆరోగ్యానికి భరోసా కల్పించి వారికి అండగా నిలిచారు సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి. దీనితో నియోజకవర్గ ప్రజల గుండెల్లో జగనన్న చిరస్థాయిలో నిలిచిపోతారు. నియోజకవర్గ ప్రజలంతా జీవితాంతం రుణపడి ఉంటారు.

– పుప్పాల వాసుబాబు, ఎమ్మెల్యే, ఉంగుటూరు

క్లుప్తంగా

యూనివర్సిటీ స్థాయి పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



విజేతలను అభినందిస్తున్న కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్. నత్తానియేలు

దెందులూరు: ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం (రాజమండ్రి)లో ఈ నెల 12 నుంచి నిర్వహించిన యూనివర్సిటీ క్రాస్‌కంట్రీ చాంపియన్‌షిప్ పోటీల్లో గోపన్నపాలెం వ్యాయామ విద్యాకళాశాల విద్యార్థినులు తమ ప్రతిభను చాటుకుని ఓవరాల్ ఛాంపియన్‌షిప్ కైవసం చేసుకున్నారు. యూజీడీ విద్యార్థినులు వి.గంగాభవాని, వి.లావణ్య, భార్గవి తమ ప్రతిభను ప్రదర్శించి యూనివర్సిటీస్థాయి ఓవరాల్ ఛాంపియన్‌షిప్ సాధించారు. ఆదివారం కళాశాలలో విజేతలను ప్రిన్సిపల్ డాక్టర్ నత్తానియేలు అభినందించారు.

కులగణన సర్వే



కొవ్వలిలో కులగణన సర్వే తీరును పరిశీలిస్తున్న ఆర్‌డీఓ ఖాజావలీ

దెందులూరు: కులగణన సర్వేలో ఉద్యోగులు అంకితభావంతో విధులు నిర్వహించాలని ఏలూరు ఆర్‌డీజీ ఖాజావలీ అన్నారు. ఆదివారం కొవ్వలిలో కులగణనను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులగణన సర్వే వేగవంతంగా జరుగుతుందని, మండలంలో అన్ని గ్రామాల్లో ఉద్యోగులు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ రూపొందించిన సర్వే జాబితా వివరాలను నమోదు చేసుకుంటున్నారన్నారు. ఆదివారం ఎంపీడీఓ శ్రీలత, దెందులూరు గ్రామ కార్యదర్శి వీ.శ్రీనివాసచౌదరి, సర్వే సిబ్బంది పనితీరును పెదదళితవాడ, చిన దళితవాడ, 9వ వార్డులో పరిశీలించారు.

పెదవేగి మండలంలో

పెదవేగి : పెదవేగి మండలంలో వివిధ గ్రామ పంచాయతీలో ఈ నెల 19న ప్రారంభించిన కులగణనను ఎంపీడీఓ జీఆర్ మనోజ్ పరిశీలించారు. ఆదివారం మండలంలోని విజయరాయి, బి.సింగవరం, కొప్పాకగూడెం, కొప్పాక, పినకడిమి ,దుగ్గిరాల జోసెఫ్ నగర్ తదితర ప్రాంతాల్లో ఆకస్మికంగా ఎంపీడీఓ పర్యటించి కులగణన జరుగుతున్న విధానాన్ని పరిశీలించారు. ఫీల్డ్‌స్టాఫ్ ఏ విధంగా సర్వే చేస్తున్నది స్వయంగా పర్యవేక్షించారు. సిబ్బందికి ఎదురవుతున్న వివిధ సమస్యలను అడిగి తెలుసుకుని నివృత్తి చేశారు.

నాంచారమ్మకు పరామర్శ

పెదవేగి: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన లేగల నాంచారమ్మ త్వరగా కోలుకోవాలని కొఠారు రాణమ్మ ఆకాంక్షించారు. మండలంలోని విజయరాయి పంచాయతీ ఉప సర్పంచ్ లేగల శివ సతీమణి, నాంచారమ్మ గత కొద్ది రోజుల క్రితం ఘోర రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన విషయం విధితమే. ఈ మేరకు శస్త్రచికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న ఆమెను రాణమ్మ పరామర్శించారు.

గ్రామాల్లో వైభవంగా శోభా యాత్రలు

భీమడోలు:అయోధ్య బాలరాముని విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం సందర్భంగా భీమడోలులోని వివిధ రామాలయాల వద్ద ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నారు. రామాలయాలను పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించారు. విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని భక్తులు తిలకించే విధంగా రామాలయాల వద్ద ఎల్‌ఈడి స్క్రీన్‌లను ఏర్పాటు చేస్తున్నారు. అలాగే ప్రతి ఇంటికి శ్రీరాముని జెండాలను కట్టి ఇంటి గోడలపై జై శ్రీరామ్ అంటూ పేర్లను రాశారు. ఉదయం 9 గంటల నుంచి లైవ్ కార్యక్రమాలను తిలకించే విధంగా పందిళ్లు కుర్చీలు ఏర్పాటు చేశారు. రోడ్డుపై వెళ్లే ఆటోలు, కార్ల యజమానులు తమ వాహనాలపై జై శ్రీరామ్ అంటూ నామం రాయించుకున్నారు. గ్రామాల్లో అన్న సమారాధనలు కార్యక్రమాలు చేపడుతున్నారు.

24 నుంచి నియోజకవర్గస్థాయి ఆడుదాం ఆంధ్ర పోటీలు

దెందులూరు: దెందులూరు నియోజకవర్గంలో బుధవారం నుంచి ఆడుదాం ఆంధ్ర పోటీలు ప్రారంభమవుతాయని దెందులూరు ఎంపీడీఓ శ్రీలత, ఆడుదాం ఆంధ్ర నియోజకవర్గ కోఆర్డినేటర్, ఫిజికల్ డైరెక్టర్‌రాజ్‌గోపాల్ అన్నారు. ఆదివారం దెందులూరులో వారు విలేకరులతో మాట్లాడుతూ శనివారంతో మండల స్థాయి ఆడుదాం ఆంధ్ర పోటీలు ముగిశాయన్నారు. నియోజకవర్గంలో నాలుగు మండలాల నుంచి ఐదు ఆటల నుంచి 20 పురుషుల జట్లు, 20 మహిళా జట్లు నియోకవర్గస్థాయికి అర్హత సాధించాయన్నారు. నియోజకవర్గ పోటీలు నిర్వహించేందు గోపన్నపాలెం వ్యాయామ ప్రభుత్వ విద్యాకళాశాల, ఏలూరు సీఆర్‌ఆర్ కళాశాల గ్రౌండ్లు పరిశీలనలో ఉన్నాయని తెలిపారు.

నేడు కొత్తూరులో ప్రజా ఆశీర్వాద యాత్ర

పెదపాడు: దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి సోమవారం నుంచి మూడో విడత ప్రజా ఆశీర్వాద యాత్ర పెదపాడు మండలంలో చేయనున్నట్లు పెదపాడు మండల కన్వీనర్ అప్పన ప్రసాద్ ఆదివారం విలేకరులకు తెలిపారు. పెదపాడు మండలంలోని కొత్తూరు గ్రామంలో సోమవారం మధ్యాహ్నం మూడు గంటలకు ప్రారంభయమ్యే ఈ కార్యక్రమం మండలంలోని 23 గ్రామ పంచాయతీల్లోని 29 గ్రామాల్లో 10 రోజులుపాటు సుమారు 200 కిలోమీటర్లు మేర సాగుతుందని తెలిపారు. ప్రజాశీర్వాద యాత్రలో వైఎస్సార్ సీపీ శ్రేణులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

నారాయణపురంలో నేడు ఉచిత వైద్య శిబిరం

ఉంగుటూరు: నారాయణపురంలో సోమవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు లవ్ ఇన్ యాక్షన్ కన్వీనర్ పాలు దినాకరన్ తెలిపారు. ఈ శిబిరంలో ఏలూరు వంగాయిగూడెం క్యాన్సర్ ఆసుపత్రి వైద్య సిబ్బంది తనిఖీలు చేసి మందులను అందజేస్తారన్నారు. ప్రజలు ఈశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా దినాకరన్ కోరారు.

జగన్ పాలనలో రాష్ట్రం సుభిక్షం

- ఎమ్మెల్యే వాసుబాబు
- గోపినాథపట్నంలో గడపగడపకు మన ప్రభుత్వం



గోపినాథపట్నంలో గడపగడపకు మన ప్రభుత్వంలో పాల్గొన్న ఎమ్మెల్యే వాసుబాబు

ఉంగుటూరు: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. ఆదివారం గోపినాథపట్నంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. అనంతరం ఎమ్మెల్యే వాసుబాబు మాట్లాడుతూ ప్రజలకు మంచి చేస్తుంటే ప్రతిపక్షాలు ఓర్వలేకపోతున్నాయని మండిపడ్డారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్ పాలన అందిస్తున్నారని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందజేశామన్నారు. నాడు-నేడుతో ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అభివృద్ధి చేశామన్నారు. ప్రజలకు మంచి చేస్తుంటే ప్రతిపక్షాలు కుట్రలు చేయడం మానుకోవాలన్నారు. చంద్రబాబు హయాంలోనే పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక లక్షలాది మందికి ఇళ్ల స్థలాలు ఇచ్చారని తెలిపారు. ఇప్పటి వరకూ 95శాతంపైన సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. ముందుగా సర్పంచ్ విష్ణు ఎమ్మెల్యే వాసుబాబుకు పూల దండలు వేసి ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు మెంబరు గాదిరాజు సుబ్బరాజు, మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు మరడమంగరావు, ఎంపీపీ గంటాశ్రీలక్ష్మి, జెడ్పీటీసీ కొరిపల్లి జయలక్ష్మి , సర్పంచ్ పుత్సకాయల విష్ణుమూర్తి, వైఎస్సార్ సీపీ పంచాయతీరాజ్ జిల్లా అధ్యక్షుడు పుప్పాలగోపి, ఏఎంసీ మాజీ చైర్మన్ మరడ రమావతి, ఏఎంసీ మాజీ డైరెక్టర్ గంటాలక్ష్మణరావు, వైఎస్సార్ సీపీ నాయకులు చూకూరి నాగబాబు, ఉపసర్పంచ్ మన్నేయామిని, బళ్ల త్రిమూర్తులు, పలు గ్రామాల వైఎస్సార్ సీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు హక్కులతోపాటు బాధ్యతలు నిర్వర్తించాలి



క్యాంపు కార్యాలయంలో ఎస్‌టీయూ బ్యాగులు అందజేస్తున్న దృశ్యం

గణపవరం: ఉపాధ్యాయులు హక్కుల కోసం పోరాడటంతో పాటు వారి బాధ్యతలుకూడా సక్రమంగా నెరవేర్చాలని, అప్పుడే ఉపాధ్యాయులకు ప్రజల్లో గౌరవం పెరుగుతుందని ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎస్‌టీయూ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో దాతల సహకారంతో మండలంలో సుమారు 50 వేల రూపాయల విరాళంతో సంకు వేంకటరామయ్య, రామావతిల జ్ఞాపకార్థం ఆయన కుమారుడు సంకు పుల్లయ్య, గణపవరం మండలంలో రూ.50 వేల విరాళంతో ఆవంతి సత్తిబాబు తదితరులు బ్యాగులను సమకూర్చారు. వీటిని ఎమ్మెల్యే చేతులమీదుగా ఆయా మండలాల బాధ్యులకు అందచేశారు. ఉపాధ్యాయులు విద్యారంగానికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను గుర్తించి ముఖ్యమంత్రి వైఎస్‌జగన్ ఆశయాన్ని నెరవేర్చడానికి చిత్తశుద్ధితో పనిచేయాలని ఉపాధ్యాయులను కోరారు. ఈసందర్భంగా వాసుబాబు దాతలను అభినందించి దుశ్శాలువలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి పుప్పాల ప్రకాష్, ఉపాధ్యక్షుడు కెవిఎస్ మల్లేశ్వరరావు, అదనపు ప్రధానకార్యదర్శి ఏసుబాబు, మండల నాయకులు కె. శ్రీనివాస్, కొట్టు రామాంజనేయులు, తోట రమేష్, ఓ.శ్రీనివాస్, గంధం వినయ్, పైడారావు, జి.రమేష్ కొనిశెట్టి ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీ ప్రసాద్ మరణం తీరని లోటు



లక్ష్మీ ప్రసాద్ సంతాప సభలో ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ

పెదపాడు: గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకుడు మట్టా లక్ష్మీ ప్రసాద్ మరణం గ్రామానికి తీరని లోటని దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి తెలిపారు. పెదపాడు మండలంలోని వసంతవాడ గ్రామంలో లక్ష్మీ ప్రసాద్ సంతాప సభ ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ సభలో పాల్గొన్న ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి మాట్లాడుతూ గ్రామానికి ఉపసర్పంచ్‌గా, గోగుంట సొసైటీ డైరక్టరుగా పనిచేశారన్నారు. కుమారుడు మట్టా వెంకటేశ్వరరావు(నాని)కి అల్లుడు వెలివెల శ్రీనివాసరావు కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. తొలుత మట్టా లక్ష్మీ ప్రసాద్ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ, బీసీ సెల్ అధ్యక్షుడు ఘంటా ప్రసాదరావు, మాజీ మంత్రి మరడాన రంగారావు, నాయకులు చింతల కృష్ణ, ఎంవీఎస్ కుటుంబశాస్త్రి, బొమ్మి ప్రభాకరరావు, కత్తుల రవికుమార్ పాల్గొన్నారు.

విజయకేతనం పుస్తకాలు సిద్ధం



ఎంఆర్సీకి చేరుకున్న విజయకేతనం పుస్తకాలు

భీమడోలు: మండల విద్యాశాఖ కార్యాలయానికి పదో తరగతి విద్యార్థులకు ఉపయోగపడే విజయకేతనం పుస్తకాలను చేరాయి. ఈ ఏడాది జిల్లా ఉత్తీర్ణతా శాతం గతం కన్నా పెంచేందుకు విజయకేతనం పుస్తకాలను సిద్ధం చేసింది. జిల్లా వ్యాప్తంగా 40 మంది సబ్జెక్టు నిపుణులతో విజయకేతనం మెటీరియల్‌ను జిల్లా కామన్ పరీక్షల విభాగం రూపొందించింది. మార్చి నెలలో జరిగే పదో తరగతి పరరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులు ఉత్తమ ఉత్తీర్ణతా శాతాన్ని సాధించేందుకు ఈ మెటీరియల్ ఉపయుక్తంగా ఉండేలా సంబంధిత నిపుణులు తయారీ చేశారు. అన్ని సబ్జెక్టుల సిలబస్ ఆధారంగా విద్యార్థులు తక్కువ సమయంలో ప్రణాళికాబద్ధంగా చదివి ఎక్కువ మార్కులు సాధించేందుకు ఈ విజయకేతనం పుస్తకాల్లోని మెటిరియల్ దోహద పడుతుంది. తద్వారా ఉత్తీర్ణతా శాతం ప్రతి స్కూల్‌లో 85శాతం తగ్గకుండా వస్తుందని నిపుణులు చెబుతున్నారు. మెటిరియల్ పుస్తకాలు ఇప్పటికే మండల కార్యాలయానికి చేరుకున్నారు. మండలంలోని భీమడోలు, గుండుగొలను, పూళ్ల, కురెళ్లగూడెం, ఎంఎంపురం, ఆగడాలలంక, పోలసానిపల్లి తదితర ఉన్నత పాఠశాలల్లో చదువుకుంటున్న పదో తరగతి విద్యార్థులు 657మంది విజయకేతనం పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి. వాటిని ఒకటి, రెండు రోజుల్లో పాఠశాలలకు అందజేస్తామని ఎంఈవోలు ఈదుపల్లి శ్రీనివాసరావు, అయినపర్తి భాస్కర్‌కుమార్ ఆదివారం తెలిపారు.

సునీల్‌ను కలిసిన నాయకులు



కారుమూరి సునీల్ కుమార్‌యాదవ్‌తో ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి

దెందులూరు: వైఎస్సార్ సీపీ ఏలూరు పార్లమెంటరీ నియోజకవర్గ సమన్వయకర్త కారుమూరి సునీల్ కుమార్‌యాదవ్‌ను ఆదివారం ఏలూరులో దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి మర్యాదపూర్వకంగా కలిశారు. సమన్వయకర్తగా నియమితులైన నేపథ్యంలో శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయ ట్రస్టు బోర్డు డైరెక్టర్ తొత్తడి వేద కుమారి, వైఎస్సార్‌సీపీ దెందులూరు మండల పార్టీ అధ్యక్షులు, కామిరెడ్డి నాని, దెందులూరు ఎఎంసీ వైస్ చైర్మన్ కాటి సుధాకర్, జెడ్పీటీసీ సభ్యురాలు నిట్టాలీలానవకాంతం గంగరాజు, ఎంపీపీ బొమ్మన బోయిన సుమలత, వైస్ ఎంపీపీలు వేమూరి జితేంద్రకుమార్, గొల్ల నాగరాజు, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పోకల రాంబాబు, దెందులూరు సొసైటీ చైర్మన్ కొలుసు గణపతిరావు, జిల్లా కార్యదర్శులు కట్టా ఏసుబాబు, చల్లా మేరిరాజు, గొల్ల వీరాస్వామిలతో పాటు దెందులూరు మండలంలోని అన్ని గ్రామాల నుంచి వైఎస్సార్ సీపీకి చెందిన నాయకులు అధిక సంఖ్యలో ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి ఆధ్వర్యంలో ద్విచక్రవాహనాలతో, ఆటోలు, కార్లల్లో ఏలూరు తరలివెళ్లి అభినందించారు.

రామాలయ అభివృద్ధికి కృషి



వట్లూరులో రామాలయం నిర్మాణ పనులు పరిశీలిస్తున్న అబ్బయ్యచౌదరి

పెదపాడు: రామాలయం అభివృద్ధికి ప్రభుత్వ సహకారం అందిస్తామని దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి తెలిపారు. మండలంలోని వట్లూరులో నిర్మాణంలో ఉన్న రామాలయం పనులను పరిశీలించారు. నిర్మాణం త్వరితగతిన జరిగేలా చూడాలన్నారు. ఆయన వెంట జిల్లా రైతుమిల్లర్ల అసోషియేషన్ అధ్యక్షుడు ఆళ్ల సతీష్ చౌదరి స్థానిక నాయకుడు గుజ్జుల నవీన్ పాల్గొన్నారు.

అయోధ్య కార్యక్రమాన్ని వీక్షించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు

దెందులూరు: అయోధ్య రామ మందిర ప్రతిష్ఠ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ వీక్షించేందుకు దెందులూరులోని ఇంద్రవనంలో నూతనంగా నిర్మించిన రామాలయ ఆవరణలో ఎల్‌ఈడీ స్క్రీన్‌లు ఏర్పాటు చేశామని వైఎస్సార్‌సీపీ జిల్లా కమిటీ సభ్యులు పోకల రాంబాబు ఆదివారం విలేకరులకు తెలిపారు. ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి ఆలయానికి విచ్చేస్తున్నారన్నారు. గ్రామంలో భక్తులు, గ్రామస్తులు ప్రతిష్ఠాపన కార్యక్రమం వీక్షించేందుకు రామాలయానికి రావాలని కోరారు.

నేటి నుంచి ఉచిత దంత పరీక్షలు

పెదవేగి: ప్రోస్టోడాంటిస్ట్ డే వేడుకల సందర్భంగా దుగ్గిరాల సెయింట్ జోసెఫ్ దంత కళాశాల్లో కృత్రిమ దంతాలు అమర్చే విభాగం సాధారణ ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందిస్తోందని సెయింట్ జోసెఫ్ దంత కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ జి.మోజెస్ అన్నారు. ఆదివారం కళాశాల్లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రోస్టోడాంటిస్ట్ డే సందర్భంగా పలు ఉచిత సేవలు అందిస్తున్నామని వాటిలో ప్రధానంగా కృత్రిమ పూర్తి పళ్ల సెట్, కృత్రిమ పాక్షిక పళ్ల సెట్, పింగాణీ క్యాప్ జిర్కోనియా క్యాప్, మెటల్ క్యాప్, ఇంప్లాంట్ చికిత్స, ముఖ భాగాలను పునఃసృష్టి, చిరునవ్వు పునఃసృష్టి, పూర్తి నోటి పునరావాసం వంటి వాటిని సోమవారం నుంచి 31 వరకు అన్ని రకాల తీసి పెట్టుకునే పళ్ల సెట్లు ఉచితంగా చేస్తారని, మిగిలిన స్థిర చికిత్సలపై 50 శాతం తగ్గింపు ఉంటుందని పేర్కొన్నారు.

కోడిపందేలు, జూదంపై 33 కేసుల నమోదు

ఉంగుటూరు: మండలంలో కోడి పందేల నిర్వాహకులపై 33 కేసులు నమోదు చేసి, రూ.41,270 నగదు కోర్టుకు స్వాధీనం చేసినట్లు ఎస్సై మణి కుమార్ ఆదివారం చెప్పారు. ఈ కేసుల్లో మొత్తం 67 మంది నిందితులను కోర్టులో హాజరుపరిచామన్నారు. 13 కేసుల్లో 26 మందిని అరెస్టు చేసి, రూ.16,250 నగదు, 13 కోడిపుంజులు స్వాధీనం చేసుకున్నామన్నారు. అలాగే 12 పేకాట కేసుల్లో 25 మందిని అదుపులోకి తీసుకుని, రూ.15,460 నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. గుండాట ఆడుతున్న 8 కేసుల్లో 16 మందిని పట్టుకుని వారి వద్ద నుంచి రూ.9,560 స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై వివరించారు.

పేకాట స్థావరంపై దాడి

పెదపాడు: మండలంలోని ఏపూరులో పేకాడుతున్న ఏడుగురి వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేశారు. ముందస్తు సమాచారం మేరకు పేకాట స్థావరంపై దాడి ఎస్సై చల్లా కృష్ణ ఆదివారం విలేకరులకు తెలిపారు. నిందితుల వద్ద నుంచి రూ.3230 స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని వివరించారు.